# యోగా శిక్షణ తరగతులు



ధ్యానం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఇండోర్ స్టేడియంలో మంగళవారం యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగా శిక్షకుడు చలపతి అధ్యాపకులు, విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. యోగా విన్యాసాలను చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు.

# జేఎన్‌టీయూలో రాత పుస్తకాల పంపిణీ



విద్యార్థులతో వీసీ టీకేకే రెడ్డి తదితరులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ పరీక్షల విభాగంలో మిగిలిపోయిన కాగితాలతో తయారు చేసిన రాత పుస్తకాలను మంగళవారం వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. మొత్తం 40 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పది పుస్తకాల చొప్పున అందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు, పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ జి.కృష్ణ మోహన్‌రావు, డాక్టర్ కె.భాస్కర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# Students explore future technologies at JNTUH Innovation Open House

HYDERABAD: AS part of the Education Week–2026 Celebrations under the Praja Palana Pragathi Pranalika initiative, the JNTUH Technology Business Incubator (JTBI) at Kukatpally successfully conducted an Innovation Open House featuring student innovation demonstrations and workshops on 3D Printing and the Internet of Things (IoT) on Tuesday. The event drew participation from students, startups, innovators, and technology enthusiasts, highlighting the university's commitment to fostering innovation and entrepreneurship.

The 3D Printing Workshop, led by Joshi Nitin and Rahul of Enixus3D, introduced participants to 3D designing, printer components, and live printing demonstrations, enabling them to understand how ideas can be transformed into tangible prototypes. The IoT Workshop, conducted by Dr. Adarsh Kodhanda of Aigen Labs and Vijay from MicroSys Logic, provided hands-on exposure to smart devices, sensors, microcontrollers, and real-world IoT project development, equipping participants with practical industry-oriented skills. The Innovation Open House also showcased student- and startup-developed prototypes, offering exposure to emerging technologies, product development strategies, and entrepreneurial opportunities. The interactive platform allowed aspiring innovators to connect with startup founders and industry mentors. With 45 participants, the workshops and demonstrations received an encouraging response, reflecting JTBI's ongoing efforts to strengthen the innovation culture, prototyping, and the startup ecosystem within academia.

# జేఎన్‌టీయూలో సందడిగా విద్యా వారోత్సవాలు

హైదరాబాద్ సిటీ, మే12 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో మంగళవారం విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలతో వర్సిటీ ప్రాంగణం సందడి నెలకొంది. యూజీసీ–మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో "వృత్తి అభివృద్ధికి ఏఐ సాధనాల వినియోగం" అంశంపై స్వల్పకాలిక శిక్షణను రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిక్షణ మే 12 నుంచి మే 18వరకు రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించనున్నట్లు డైరెక్టర్ సుష్మ తెలిపారు. మరోవైపు యూనివర్సిటీ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో స్థానికంగా నివసించే పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్‌ల పంపిణీని వీసీ కిషన్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఉపయోగించే జవాబు పత్రాలలోని జవాబులు రాయని పేజీలను నోట్‌బుక్‌లుగా మార్చినట్లు డైరెక్టర్ కృష్ణమోహనరావు తెలిపారు. అలాగే, వర్సిటీలోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లో



పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

విద్యార్థులు, స్టార్టప్‌లు, ఆవిష్కర్తలు, టెక్నాలజీ ఔత్సాహికుల భాగస్వామ్యంతో పలు ఆవిష్కరణలను ప్రదర్శించారు. 3డీ ప్రింటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వర్క్‌షాప్‌లతో కూడిన ఇన్నోవేషన్ ఓపెన్ హౌస్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఇదిలా ఉంటే మైక్రోసాఫ్ట్ అనుబంధ సంస్థ 'ఎలివేట్ ఇండియా' సహకారంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైబర్ సెక్యూరిటీ విభాగం 'సైబర్ సెక్యూరిటీ ఇన్ ఏఐ ఎకానమీ' పేరిట ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించింది. యూనివర్సిటీ క్రీడా మండలి కార్యదర్శి దిలీప్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీ.వి.నర్సింహారెడ్డి, డైరెక్టర్లు గిరిధర్, తారాకల్యాణి, ఆశారాణి,సెంటర్ కోఆర్డినేటర్ శ్రీదేవి, యోగా శిక్షకులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతపై ముగిసిన శిక్షణ




కార్యక్రమంలో ముఖ్య అతిథులు, అధ్యాపకులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎఫ్‌డీపీ) ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులకు వెబ్ సెక్యూరిటీ, సైబర్ చట్టాలు, సైబర్ సెక్యూరిటీ ప్రాథమిక సూత్రాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఒరియన్ ఎడ్యుటెక్ జనరల్ మేనేజర్ స్నేహజిత్ నాయర్, రూమన్ టెక్నాలజీస్ డైరెక్టర్ రక్షిత్‌శెట్టి, వర్సిటీ అకడమిక్ అండ్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.తారాకల్యాణి, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆర్.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.